క్లుప్తంగా

ఘనంగా యువజన కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం



అల్లాదుర్గంలో జెండావిష్కరిస్తున్న యువజన కాంగ్రెస్ నేతలు

అల్లాదుర్గం(మెదక్): భారత యువజన కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని అల్లాదుర్గంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు మహేష్ జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ గౌడ్, అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు పృథ్వీ సాగర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పిట్లం మల్లేశం నియోజకవర్గ అధ్యక్షుడు ఖాజా, సంగమేష్ గౌడ్, వెంకట్‌రావు పాటిల్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తం

మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్



రేగోడ్(మెదక్): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు. శనివారం రేగోడ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. వాహనాల వెంట అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉంచుకోవాలని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లను వాహనాలు ఇస్తే యజమానులపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వృత్తిలో లేని వారు ప్రెస్ స్టిక్కర్లు వేసుకుని పట్టుబడితే చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పోచయ్య ఉన్నారు.

బీజేపీ ఇంటింటా ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు పోచయ్య, పార్టీ నాయకులు

తూప్రాన్: త్వరలో జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో బీజేపీ కార్యకర్తలు పని చేయాలని ఆపార్టీ మండలశాఖ అధ్యక్షుడు పోచయ్య అన్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ×ఇంటింటికి బీజేపీ– ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు¤ అనే కార్యక్రమంలో మండలంలోని గుండ్రెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి అంబటి మహేశ్ యాదవ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి రాజు, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ పటేల్, పెంటారెడ్డి, రాజ్ కుమార్, వంశీ, సందీప్, సదానందం పాల్గొన్నారు.

చీరల పంపిణీ

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో రాఖీ పండుగ సందర్భంగా మహిళలకు ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ చీరలను పంపిణీ చేశారు. శనివారం ఇంటింటికి తిరిగి మహిళలకు రక్షాబంధన్ కానుకగా చీరలను అందించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు స్వామి, రాము, శ్రీమన్, కృష్ణ, లింగం, ప్రసాద్, నాగరాజు, రమేష్, సురేష్ ఉన్నారు.

అవాకులు చెవాకులు పేలితే సహించం

చిన్నశంకరంపేట(మెదక్): ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని నార్సింగి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మైలారం బాబు డిమాండ్ చేశారు. దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి 60 వేల మెజారిటీ వస్తే.. కనీసం డిపాజిట్ కూడా రాలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. రెండు సార్లు డిపాజిట్ కోల్పోయిన చరిత్ర నీదన్నారు. అలాంటి మీరు కొత్త ప్రభాకర్‌పై అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భూపతిరాజు, రోమాల రాజు, బాషానాయక్, నరేందర్, అంజనేయులు ఉన్నారు.

రైతుబీమాకు దరఖాస్తుల స్వీకరణ

జహీరాబాద్ టౌన్: కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొంది భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసుకున్న రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ ప్రదీప్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 59 ఏళ్ల వయసు ఉన్న రైతులు దరఖాస్తుకు అర్హులన్నారు. రైతు పట్టా పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్ రైతు బీమా దరఖాస్తు ఫారంతో స్వయంగా వెళ్లి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఈ నెల 12లోగా అందజేయాలని సూచించారు.

అనురాగం ఆప్యాయత

సెల్ఫీ విత్ రాఖీకి విశేష స్పందన

రాఖీ పండుగను పురస్కరించుకుని 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన సెల్ఫీ విత్ రాఖీకి విశేష స్పందన వచ్చింది. జిల్లా వ్యాప్తంగా శనివారం జరుపుకొన్న రాఖీ సంబురాల్లో పలువురు సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వచనాలు తీసుకొన్నారు. ఆ అనుబంధ క్షణాలను ఫొటోలలో బంధించి 'సాక్షి'తో పంచుకొన్నారు. వాటిలో కొన్ని..



మెదక్: తమ్ముడు సాయికి రాఖీ కడుతున్న కీర్తి



మెదక్: మార్గం అన్వికకు రాఖీ కడుతున్న సోదరుడు నిశాంత్



మెదక్: మాజీ కౌన్సిలర్ సమీయొద్దీన్‌కు రాఖీ కడుతున్న 11వ వార్డు సభ్యురాలు



శివ్వంపేటలో శ్రీయాసితో సోదరులు సన్నిహిత్, అక్షయ్



కొల్చారం: చిన్నఘనాపూర్‌లో సోదరులకు రాఖీ కడుతున్న చిన్నారులు



చిలప్‌చెడ్: జగ్గంపేటలో రాఖీలు కడుతున్న చిన్నారి



నార్సింగి మండలం శేరిపల్లిలో రాఖీ కడుతున్న సోదరి



నారాయణఖేడ్: రాఖీ వేడుకల్లో మాజీ ఎంపీపీ కుటుంబం



కౌడిపల్లి: సోదరులకు రాఖీ కడుతున్న చిన్నారులు, మహిళలు



చిన్నశంకరంపేటలో సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



సిద్దన్నపేటకు చెందిన తిరుపతికి రాఖీ కట్టి, హెల్మెట్ బహూకరిస్తున్న అక్క రేణుక



పెద్దశంకరంపేట: ఆర్ఎస్ఎస్ అధ్వర్యంలో రాఖీ వేడుకలు

లక్ష్యం.. 2.54లక్షల మొక్కలు

- వనమహోత్సవానికి సర్వం సిద్ధం
- నాటడంతో పాటు సంరక్షణపై దృష్టి

టేక్మాల్(మెదక్): వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ ఏడాది భారీ లక్ష్యాన్ని నిర్దేశించకుండా, నాటిన మొక్కలన్నింటినీ సంరక్షించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. హరిత హారంలో నాటిన మొక్కలు కొన్ని చోట్ల ఏపుగా పెరిగాయి. మరికొన్ని గ్రామాల్లో నాటిన ఆనవాలు లేకుండా పోయాయి. నాటి వదిలేస్తుండటంతో రెండు మూడు నెలల్లోనే ఎండి కనుమరుగవుతున్నాయి. ఈ నేపథ్యంలో మొక్కల సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. గతంలో ఆదేశించినట్లుగా భారీగా మొక్కలు నాటాలన్న లక్ష్యం నిర్దేశించకుండా లక్ష్యాన్ని తగ్గించారు. నాటిన మొక్కలను బతికించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

సిద్ధంగా గుంతలు

వనమహోత్సవాన్ని నిర్వహించేందుకు ఉపాధిహామీ సిబ్బంది రోడ్ల వెంబడి, ఖాళీ ప్రదేశాలలో కూలీలకే ఫిట్టింగ్ చేయిస్తున్నారు. గ్రామాల వారీగా టార్గెట్ పెట్టుకొని గుంతలు తీసి సిద్ధంగా ఉంచుతున్నారు. గతంలో ఎక్కువ మొక్కలు నాటాలన్నా లక్ష్యం ఉండగా.. ఈసారి 2.54 లక్షల మొక్కలు టార్గెట్ కేటాయించారు. ఇందులో సుమారుగా 40 వేలకు పైగా హోమ్‌సీడ్ మొక్కలను నాటుతున్నారు. మండలంలో 29 పంచాయతీలలో నర్సరీలను ఏర్పాటు చేశారు. వాటి బాధ్యత గ్రామ పంచాయతీలకు అప్పగించారు. ఎప్పటికప్పుడు కార్యదర్శులు నర్సరీలను పర్యవేక్షిస్తూ మొక్కలు సంరక్షిస్తున్నారు. సుమారుగా 30 రకాల పండ్ల, పూల మొక్కలతో పాటు, ఇతర మొక్కలను పెంచుతున్నారు. మొక్కలకు జియో ట్యాగింగ్ చేస్తున్నారు. ఈసారి నాటే ప్రతి మొక్క పెరిగేలా ఇటు అధికార యంత్రాంగం, అటు ప్రజాప్రతినిధులు, ప్రజల చొరవ తీసుకుంటే ఆశించిన లక్ష్యం నెరవేరుతోంది.



టేక్మాల్ నర్సరీలో వనమహోత్సవానికి సిద్ధంగా ఉన్న మొక్కలు

అందరూ భాగస్వాములు కావాలి



ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. అన్ని శాఖల పరిధిలో మొక్కలు నాటేందుకు సిద్ధం చేశాం. త్వరలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభమవుతుంది. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రాధాన్యతను ఇస్తాం. ప్రజాప్రతినిధులతో పాటు ప్రజల సహకారం పూర్తి స్థాయిలో అవసరం. అందరు భాగ్యస్వాములైతేనే లక్ష్యాన్ని చేరగలుగుతాం.

– రియాజొద్దీన్, ఎంపీడీఓ

నీట మునిగిన వరి పంట

- కాళేశ్వరం కాలువ కోసం తవ్విన మట్టి
- ఎక్కడికక్కడ నిలిచిన నీరు
- లబోదిబోమంటున్న రైతులు


నర్సాపూర్ రూరల్: కాళేశ్వరం ప్రాజెక్టు కాలువ మట్టి కట్టలతో వరి పంట నీట మునిగింది. మండలంలోని చిప్పల్‌తుర్తిలో కాళేశ్వరం ప్రాజెక్టు కాలువ కోసం తవ్విన మట్టిని ఇరువైపులా గుట్టలు తలపించేలా మట్టి కట్టలను వేశారు. కాలువకు ఇరువైపులా అనేక మంది రైతుల పంట పొలాలు ఉన్నాయి. ప్రస్తుతం రైతులు వరి పంటలు సాగు చేస్తున్నారు. రెండు రోజులుగా వస్తున్న భారీ వర్షాలకు వర్షపు నీరు వెళ్లేందుకు కాళేశ్వరం మట్టికట్టలు అడ్డంగా ఉండటంతో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడంతో పెద్ద ఎత్తున వరి పంట పొలాలు నీట మునిగాయి. దీంతో వేల రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేసిన వరి పంటలు నీట మునిగిపోవడంతో లబోదిబోమంటున్నారు. అధికారులు, నాయకులు స్పందించి నీట మునిగిన పంట పొలాలలో నుంచి నీరును తొలగించి ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై కాళేశ్వరం ప్రాజెక్టు ఏఈ మంజుల తను వివరణ కోరగా.. వర్షపు నీరు వెళ్లేందుకు చర్యలు తీసుకొని రైతులకు నష్టం జరగకుండా చూస్తామన్నారు.



నీటి మునిగిన పంట

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రమైన మనోహరాబాద్‌కు చెందిన సంఘనబోయిన మల్లేష్ యాదవ్, బుచ్చమ్మ దంపతులకు సీఎంరిలీఫ్ ఫండ్ కింద రూ 50 వేల చెక్కును జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ హేమలత శనివారం అందజేశారు. వీరి వెంట శేఖర్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, రవికుమార్, భిక్షపతి, నరేందర్ శైలేందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న హేమలత

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో నూత నంగా పట్టాపాస్‌బుక్ పొందిన రైతులు రైతుభీమాకు ధరఖాస్తు చేసుకోవాలని ఇంఛార్జి ఏఓ కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5 వ తేదీ వరకు నూతనంగా పట్టా పాస్‌బుక్స్ పొందిన రైతులు ఈ నెల 12 లోగా స్థానిక వ్యవసాయ కార్యాలయంలో పాస్‌బుక్, ఆధార్, నామినీ ఆధార్ జిరాక్స్‌లను ఏఈఓలకు అందజేయాలని ఆయన కోరారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ఖేడ్‌లో రేపు భస్మహారతి

నారాయణఖేడ్: మండలంలోని భక్తమార్కండేయ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకుని సోమవారం సా. 6 గంటలకు భస్మహారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు మలమంచి గురురాజ శర్మ, ఆలయకమిటీ బాధ్యులు తెలిపారు. ఆలయంలో అత్యంత మహిమాన్వితమైన శక్తిమంతమైన, బ్రహ్మ సూత్రం కలిగిన ఏకైకశివలింగం ఆలయంలో ఉందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బీసీ బిల్లుకు బీజేపీ వ్యతిరేకం

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య

మెదక్ కలెక్టరేట్: బీసీ బిల్లును ఆమోదింపజేస్తారా? రాజీనామా చేస్తారా? అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదించడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లలో హిందువులు కూడా ఉన్నారని, వారికి బీజేపీ వ్యతిరేకమా అని ప్రశ్నించారు. బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని విమర్శించారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్తాన్‌లో బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తూ తెలంగాణలో ఎందుకు వ్యతిరేకిస్తుందని ప్రశ్నించారు. బీసీల ఓట్లు కావాలి కాని వారికి రిజర్వేషన్లను కలిఎంచొద్దా అని అడిగారు. పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెడితే ఏ పార్టీ రంగు ఏంటో బయట పడుతుందన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం, మల్లేశం, గౌరయ్య, సంతోష్, అజయ్, లచ్చాగౌడ్, దుర్గ, షౌకత్ అలీ, యాదగిరి, సత్యం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడివయ్య

బగలాముఖీలో మహామంత్ర హోమం



బగలాముఖీ శక్తిపీఠంలో భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ శక్తి పీఠంలో పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. బగలాముఖీ ఉపాసకులు, వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో మహామంత్ర హవనము, హరిద్రార్చన, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, మండల పరిధి గూడూర్‌లోని శ్రీ గురుపీఠంలో కొలువైన దత్తాత్రేయ, సాయిబాబా ఆలయాల్లో శనివారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా జంధ్యాధారణ మహోత్సవం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రమైన కౌడిపల్లిలో చేనేత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం జంధ్యాధారణ (గాయత్రి ధారణ) మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లిలోని శ్రీమార్కండేయ మహర్షి మహేశ్వరాలయం స్థలం షెడ్డు వద్ద గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు మార్కండేయ మహర్షికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జంజిరాల పౌర్ణమి సందర్భంగా సంఘం సభ్యులు సామూహిక జంధ్యాధారణ చేశారు. ఈ సందర్భంగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పి.నర్సింలు మాట్లాడుతూ.. పద్మశాలీలు ఐకమత్యంతో ఉండి హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దుర్గయ్య, కృష్ణ, ఆంజనేయులు, వెంకటేశం, భీమయ్య, శ్రీనివాస్, రవి, నర్సింలు, సత్యనారాయణ, వీరేష్, నరెందర్, తిరుపతి పాల్గొన్నారు.



సామూహిక జంధ్యాధారణ చేస్తున్న పద్మశాలీలు

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయ ఆలయంలో శనివారం సామూహిక జంధ్యాధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ కార్యక్రమం జరిగింది.

కుండపోత వర్షం.. వీధులు జలమయం



ఎన్జీఓ కాలనీలో ఇళ్ల చుట్టూ నీరు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటతో పాటు పలు గ్రామాల్లో శనివారం కుండపోత వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మూడు గంటల సేపు భారీ వర్షం కురిసింది. దీంతో చేగుంటలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. ఎన్జీఓ కాలనీలోని పలు వీధులు చెరువును తలపించే విధంగా మారాయి.

అలుగు పారుతున్న చెరువులు

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని నత్నయ్యపల్లిలో పల్లె చెరువు, ఈరన్న చెరువుతో పాటు సాయన్నకుంటలు అలుగు పారుతున్నాయి. దీంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పల్లె చెరువు ఆయకట్టు కింద వంద ఎకరాలు, సాయన్న కుంట కింద వంద ఎకరాల ఆయకట్టు ఉంటుంది.

– నర్సాపూర్ రూరల్:



నత్నయ్యపల్లిలో అలుగుపారుతున్న పల్లె చెరువు

అన్న కోసం..

రామాయంపేట(మెదక్): రక్షాబంధన్ సందర్భంగా కామారెడ్డి డిపోలో ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్న నారాయణకు సోదరీ శారద రాఖీ కట్టారు. తన సోదరుడి కోసం కొద్దిసేపు బస్టాండ్‌లో వేచి చూసింది. ఇంతలో బస్సు రాగానే డ్రైవర్ నారాయణ నేరుగా తన సోదరి వద్దకు వచ్చి రాఖీ కట్టించుకున్నాడు. ఇదంతా గమనించిన ప్రయాణికులు ఇదీ అసలైన అన్నా చెల్లెళ్ల అనుబంధం అని కొనియాడారు.



రామాయంపేట బస్టాండ్‌లో సోదరుడు ఆర్టీసీ డ్రైవర్‌కు రాఖీ కడుతున్న మహిళ

నూతన యజ్ఞోపవీతధారణ

సదాశివపేట(సంగారెడ్డి): రక్షాబంధన్ పండుగ సందర్భంగా శనివారం లోపలికోట హనుమాన్ మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో యజ్ఞోపవిత ధారణ ఆలయ పూజారి చంద్రశేఖర్ వేద మంత్రాలచే నూతన జంధ్యధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ.. లోపలికోట కులబంధువులు నూతన జంధ్యం ధరించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణ, పోల మనోహర్, సిద్దిరాములు, అశోక్, మధు, పద్మగణేశ్, మల్లేశం, సురేష్, లింగం, శ్రీకాంత్, పోల సంగమేశ్వర్ విజయ్, నరేష్, తుల్జారాం, లోపలికోట కులబంధువులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా నూలు పౌర్ణమి

నారాయణఖేడ్: ఖేడ్ మండలం వెంకటాపూర్ చౌరస్తా సమీపంలోని భక్త మార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం నూలు పౌర్ణమిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పురోహితులు వెంకటేశం పంతులు ఆలయంలో గాయత్రిదేవి, గణపతిపూజ, చంద్రమౌళీశ్వరుడికి మహా అభిషేకం, మహాహారతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పద్మశాలీలు ఆచార సంప్రదాయ ప్రకారం వేదమంత్రోచ్చారణల మధ్య యజ్ఞోపవీత ధారణలు చేశారు. పద్మశాలీ సంఘం బాధ్యులు, సభ్యులు, కులపెద్దలు పాల్గొన్నారు.



నారాయణఖేడ్: యజ్ఞోపవీత ధారణ చేసిన పద్మశాలీలు

రామచంద్రాపురం పట్టణంలో..

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు తడుక నాగభూషణం మాట్లాడుతూ... రాఖీ పౌర్ణమి రోజు యజ్ఞోపవీత కార్యక్రమం ప్రతిఏటా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ మార్కండేయ చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేశారు.